నవచైతన్య కాంపిటీషన్స్
చింతలపూడి, పశ్చిమ గోదావరి జిల్లా
ఫోన్ 9640717460
jobs.navachaitanya.net

డియస్సీ – 2018 నియామకాలు ఎందుకు ఆలస్యం అవుతున్నాయి?

డియస్సీ – 2018 పరీక్షను రాసి మంచి మార్కులు సాధించిన అభ్యర్థులు కళ్లు కాయలు కాచేలా డియస్సీ – 2018 నియామకాల కోసం ఎదురు చూస్తున్నారు. మరీ ముఖ్యంగా స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులు అయితే తమ మార్కులకు ఉద్యోగం వచ్చిందని నిర్ధారణకు వచ్చి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను సైతం పూర్తి చేసుకుని నియామకాలకోసం ఎదురు చూస్తున్నారు. అయితే ఇటు డియస్సీ – 2018 పోస్టుల భర్తీ ప్రక్రియ మాత్రం నత్తనడకన సాగుతూ ఎప్పటికి పూర్తి అవుతుందో కూడా తెలియని పరిస్థితిలో కొనసాగుతున్నది. కనుక డియస్సీ – 2018 నియామకాల విషయంలో జాప్యానికి కారణాలను విశ్లేషించే ప్రయత్నంలో భాగంగా నవచైతన్య కాంపిటీషన్స్ ఈ పిడిఎఫ్ అందిస్తోంది. ఇది కేవలం మాకున్న అనధికారిక సమాచారం ఆధారంగా, పరిస్థితులను అంచనా వేసుకున్న విధానం ఆధారంగా, గత అనుభవాల ఆధారంగా చేస్తున్న విశ్లేషణ మాత్రమే అని అభ్యర్థులు గమనించగలరు.

డియస్సీ – 2018 నియామకాల విషయంలో జాప్యానికి ప్రధమ కారణం జివో నెం – 63. గతంలో రిజర్వేషన్ల విధానానికి పూర్తి భిన్నమైన రీతిలో రిజర్వేషన్ల ప్రక్రియను కొనసాగిస్తూ తీసుకున్న నిర్ణయం జీవో నెం – 63. ఒకసారి ఈ విషయాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం. . .

గతంలో ఏదైనా రిజర్వ్డ్ కేటగిరీకి చెందిన అభ్యర్థి ఓపెన్ లో ఉద్యోగం సాధిస్తే అతనిని ఓపెన్ కేటగిరీలోకి ఎంపికైనట్లుగా ప్రకటించి, మొత్తం ఓపెన్ కేటగిరీ పోస్టుల భర్తీ పూర్తయ్యాక ఆయా రిజర్వేషన్ కేటగిరీలోని పోస్టుల భర్తీ చేసేవారు. అందువల్ల రిజర్వ్డ్ కేటగిరీ అభ్యర్థులు, తమకు కేటాయించిన పోస్టులే కాకుండా కొందరు ఓపెన్ లో కూడా ఉద్యోగం సాధించేవారు. అయితే ప్రస్తుత విధానం అనుసరించి రిజర్వ్డ్ కేటగిరీ అభ్యర్థి ఒకటో ర్యాంకు సాధించినా, అతణ్ణి రిజర్వ్డ్ కేటగిరీలోనే చూపడం మూలంగా వారికి కేవలం రిజర్వేషన్ ద్వారా కేటాయించిన పోస్టులు మాత్రమే లభిస్తున్నాయి. దీనివల్ల ప్రస్తుతం రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు, మహిళా అభ్యర్థులకు గతంతో పోల్చితే అన్యాయం జరుగుతున్నట్లుగా భావించి కోర్టుకు వెళ్లడం జరిగింది. ఈ విషయమై వాదోపవాదనలు మూలంగా ప్రస్తుత భర్తీ ప్రక్రియలో జాప్యం అనివార్యం అవుతున్నది.

ఇక మరొక సమస్య యస్జీటీ పరీక్షల విషయంలో, కొన్ని స్కూల్ అసిస్టెంట్ పోస్టుల విషయంలో ఆన్ లైన్ పరీక్షను ఒకటి కంటే ఎక్కువ సెషన్ లలో నిర్వహించడం, కొన్ని ప్రశ్నాపత్రాలు సులభంగానూ, కొన్ని ప్రశ్నాపత్రాలు కష్టంగానూ ఉన్నట్లుగా అభ్యర్థులనుంచి

నిత్యం కరెంట్ అఫైర్స్ లో 15 ప్రశ్నలతో ఆన్ లైన్ టెస్ట్ అందుకోవడానికి NC DAILY-15 అని వాట్సాప్ సందేశం పంపండి

స్పందనలు రావడం నేపథ్యంలో కొందరు అభ్యర్థులు నార్మలైజేషన్ ప్రక్రియను నిర్వహించాలని కోర్టుకు వెళ్లడం జరిగింది. ఈ విషయమై కూడా వాదోపవాదనలు జరుగుతున్నట్లు తెలియవస్తున్నది.

ఇక ఇటు ప్రభుత్వం, ఉన్నతాధికారులు కూడా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రామ వాలంటీర్ వ్యవస్థ, గ్రామ సచివాలయం నియామకాలు విషయంలో నిన్న మొన్నటి వరకూ తలమునకలై ఉండటం, ప్రస్తుతం వరుసగా వస్తున్న వివిధ పథకాలు అమ్మ ఒడి, నాడు – నేడు, నవశకం వంటి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాల అమలు విషయమై బిజీగా ఉండటం మూలంగా ఈ డియస్సీ – 2018 నియామకాలు విషయమై ప్రభుత్వం ఇప్పటి వరకూ పూర్తి స్థాయిలో దృష్టి సారించడంలేదనే అనిపిస్తున్నది.

మరొక వైపు కొందరు అభ్యర్థుల వాదనేమంటే . . . ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వ పనితీరులోని లోపాలను సమీక్షించే ప్రయత్నంలో భాగంగా అప్రయత్నంగానే అన్నింటినీ ఆలస్యం చేస్తున్నదని, డియస్సీ 2018 ను గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ గా చూడటం, అందులో తలెత్తిన, పైన ఉదహరించిన అనేక లోపాలు ఉండటంతో వాటిని సాకుగా చూపుతూ ఈ డియస్సీ 2018 భర్తీ ప్రక్రియను పూర్తిగా ప్రక్కన పెట్టి నూతన నియామకాలకు వెళ్తుందని, పై అధికారులలో ఈ తరహా చర్చలు జరుగుతున్నాయని, గతంలో 1998 డియస్సీ, 2008 డియస్సీలలో ఎలా అయితే కొన్ని పోస్టులు భర్తీ కాకుండా ఆగిపోయాయో అలాగే ఈ పోస్టుల భర్తీ కూడా నిలిచిపోనున్నది అని ప్రచారం సాగిస్తున్నారు.

గతంలో సుమారు 2006 డియస్సీ నుంచి మేము డియస్సీ భర్తీ ప్రక్రియలను నిశితంగా గమనిస్తున్నాము. మాకున్న గత అనుభవంతో పరిశీలించినపుడు, ప్రతి డియస్సీ ప్రక్రియ ఖచ్చితంగా వాయిదాల పర్వంగా కొనసాగుతూ, అభ్యర్థుల సహనాన్ని పరీక్షిస్తూ 'వెధవ ఉద్యోగం వస్తుందో చస్తుందో' అని అత్యంత అసహనానికి గురయ్యే వరకూ నియామకాల ప్రక్రియలో జాప్యం జరుగుతుంది. ఆపై ఒకరోజు అప్పటి వరకూ ఉన్న కోర్టు కేసులు కొనసాగుతూ ఉన్నప్పటికీ 'తుది తీర్పుకు లోబడి నియామకాలు ఉంటాయి' అంటూ ప్రభుత్వం చెప్పే మధ్యంతర నిబంధనను అనుసరించి భర్తీ ప్రక్రియ ఒక రాజకీయ నిర్ణయంగా జరిగిపోతుంది. కనుక అభ్యర్థులు ఆందోళనకు గురి కాకుండా, అనధికార సమాచారం, అనధికార విశ్లేషణలు (మా విశ్లేషణతో సహా) నమ్మకుండా వాస్తవాలను అధ్యయనం చేస్తూ, వాస్తవాలను విశ్లేషించుకుంటూ ఆశావహ దృక్పథంతో సాగాలని మనవి.

AP DSC SGT – 2020
ONLINE EXAMS SERIES
100 DAYS PLAN

మొత్తం సిలబస్ ను 100 రోజులలో
మూడు సార్లు రివిజన్ చేసేలా చక్కని ప్రణాళిక
నాణ్యమైన ప్రశ్నలతో కూడిన పరీక్షలు
అన్ని పరీక్షలు ఆన్ లైన్ లోనే
మొత్తంగా 10,000 ప్రశ్నలతో
Rs. 1,000 only

నిత్యం కరెంట్ అఫైర్స్ లో 15 ప్రశ్నలతో ఆన్ లైన్ టెస్ట్ అందుకోవడానికి NC DAILY-15 అని వాట్సాప్ సందేశం పంపండి

ఇక చివరగా . . . ప్రస్తుత ప్రభుత్వం 2020 డియస్సీ ప్రకటన కోసం తహతహలాడుతున్న నేపథ్యంలో సాధ్యమైనంత వరకూ ఈ ప్రక్రియను పూర్తి చేసుకుని ఆపై కొత్త నోటిఫికేషన్ దిశగా సాగే అవకాశం ఉంది. కనుక సంక్రాంతి లోపు డియస్సీ స్కూల్ అసిస్టెంట్ నియమాకాలు, ఆపై మరికొద్ది రోజులలో డియస్సీ యస్జీటీ నియామకాలు పూర్తయ్యే అవకాశం కనిపిస్తోంది. ఆ తరువాతనే కొత్త డియస్సీ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.

మరొక ముఖ్య విషయం – ప్రస్తుత ప్రభుత్వం జనవరి నెలలో భారీగా నియామకాలను చేపడతామని ప్రకటించిన నేపథ్యంలో రానున్న రోజులలో చక్కని నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నది. కనుక డియస్సీలో విజయం సాధించిన అభ్యర్థులు సైతం మరికాస్త ఉన్నతమైన ఉద్యోగం కోసం లేదా తమకు ఇష్టమైన ఉద్యోగం కోసం ప్రయత్నాన్ని కొనసాగించాలని నవచైతన్య కాంపిటీషన్స్ ప్రోత్సహిస్తున్నది. ఈ విషయమై మా సహాయ సహకారాలు సదా ఉంటాయని తెలియచేస్తూ . . .

మీ

నవచైతన్య కాంపిటీషన్స్ టీమ్

డియస్సీ, ఎపిపియస్సీ గ్రూప్-2, గ్రూప్-3 (పంచాయితీ సెక్రటరీ), గ్రూప్-4, విఆర్ఓ, విఆర్ఏ, కానిస్టేబుల్స్ – పోటీ పరీక్ష ఏదైనా ఇంటి వద్ద ఉండి ప్రిపరేషన్ ప్రారంభించే అభ్యర్థులకు చక్కని సహకారం అందించేందుకు ప్రిపరేషన్ ప్రణాళికాబద్ధంగా సాగడానికి అవసరం అయిన ప్రణాళికను అందించడం, ఆ ప్రణాళిక ప్రకారం అభ్యర్థులు ప్రిపరేషన్ చేసేలా ప్రోత్సహించే చక్కని ప్రశ్నాపత్రాలను అత్యంత తక్కువ ధరకు అందించడం ద్వారా నవచైతన్య కాంపిటీషన్స్ మీ అందరి అభిమానం అందుకుంటున్నది. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ రాబోయే నోటిఫికేషన్లకు కూడా టెస్ట్ సిరీస్ లను నిర్వహించనున్నది. అయితే నోటిఫికేషన్ పై స్పష్టత వచ్చిన తరువాత మాత్రమే మా నుంచి ప్రశ్నాపత్రాల శ్రేణులు ప్రారంభం అవుతాయి. కనుక మాతో 9640717460 వాట్సాప్ నెంబరు ద్వారా టచ్ లో ఉండండి.

‘భరద్వాజ్ కరెంట్ కాలమ్’ పేరుతో నిత్య దినపత్రికలోని కరెంట్ అఫైర్స్ ప్రశ్నలతో కూడిన ఆన్ లైన్ టెస్ట్ + పిడిఎఫ్ అందుకోవడం, జనరల్ స్టడీస్ పై ప్రతిరోజూ ఒక టాపిక్ పై ఆన్ లైన్ టెస్ట్ లతో పాటు మా టెస్ట్ సిరీస్ లకు సంబంధించిన అప్ డేట్స్ వాట్సాప్ గ్రూపు ద్వారా పొందాలనుకుంటే వెంటనే NC DAILY-15 అని 9640717460 కు వాట్సాప్ సందేశం పంపండి.

గుర్తుంచుకోండి – ఈ గ్రూపులో అతిముఖ్యమైన సమాచారం మినహా ఏదీ రాదు – దొరికిన ప్రతి పిడిఎఫ్ నూ పంపుతూ హడావుడిగా ఉండే గ్రూపు కాదు కనుక ఆసక్తి ఉంటే మాత్రమే చేరగలరు.